బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

బీఆర్ఎస్‌నూ తనకమి టీసభ్యులనుఅభి నందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్, జనవరి 21: మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని తన నివాసంలో చౌటబట్ల గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీని (15వవార్డు) కౌన్సిలర్ పోడేండ్ల సత్యంయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ పాలకవర్గాన్ని బీరం హర్షవర్ధన్‌రెడ్డి శాలువాలు కప్పి అభినందించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షుడిగా భూపని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొల్లి రాజగోపాల్‌మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల వెంకటేశ్‌గౌడ్, కవాలి ఆంజనేయులు, ఎర్రోళ్ల పూర్ణ చందర్, ఎర్రోళ్ల నరసింహ, ఎర్రోళ్ల ఆంజనేయులు, గడ్డం రమేశ్, గడ్డం కుమార్, శేఖర్, గనమోని భక్కన్న, రాజన్‌గౌడ్, గ్రామ మాజీ అధ్యక్షుడు శివుడుయాదవ్ ఉన్నారు.

పోలీస్ టీమ్‌దే ఫ్రెండ్లీ కప్

- 53 పరుగుల తేడాతో విజయకేతనం
- 12 ఓవర్లలో 99 పరుగులకే ప్రెస్ టీమ్ ఆలౌట్
- అర్ధసెంచరీ చేసినా భరత్‌రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్
- క్రీడలతో మానసికోల్లాసం : ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, జనవరి 21: ఫ్రెండ్లీ క్రికెట్ కప్‌ను పోలీస్ జట్టు కైవసం చేసుకుంది. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ పోటీలను నిర్వహించగా ఎస్పీ ప్రారంభించారు. ప్రెస్ టీమ్‌పై 53 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ జట్టు 12 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన ప్రెస్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 99 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో పోలీస్ జట్టు 53 పరుగుల ఆధిక్యం సాధించింది. బ్యాటింగ్‌లో ప్రెస్ జట్టుకు చెందిన భరత్‌రెడ్డి అర్ధ సెంచరీ సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు. పోలీస్ జట్టుకు కెప్టెన్‌గా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ప్రెస్ జట్టుకు కెప్టెన్‌గా ముచ్చర్ల దినకర్ వ్యవహరించా రు. మ్యాచ్ అనంతరం ఎస్పీ వైభవ్ రఘునాథ్ వి జేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ఎస్ఎస్.బాబు, బాబు మ్యాచ్‌కు అందించిన మంచి కామెంటరీ మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగింది.

క్రీడలతో మానసికోల్లాసం

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని, దీనివల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపగలమని ఎస్పీ గైక్వాండ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం కల్పించేందుకు క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలపై ప్రతిఒక్కరూ ఆసక్తి కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రెస్ జట్టు కెప్టెన్ దినకర్ మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక ప్రపంచంలో క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మో హన్‌కుమార్, అదనపు డీపీఆర్‌వో తిరుపత య్య, అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి, ఎస్సై మహేందర్, ఆర్ఎస్ఐ గౌస్‌పాషా, శివాజీ, జగన్, సీనియర్ పాత్రికేయులు మోహన్, సత్యం, ఉమాశంకర్ పాల్గొన్నారు.

వన్ డే ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం :

జిల్లా కేంద్రం లో ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది వారం ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ వన్‌డే టో ర్నమెంట్‌ను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు. ఓపెన్‌టు ఆల్‌గా నిర్వ హించిన టోర్నమెంట్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 8 టీమ్‌లు పాల్గొన్నాయి. రాత్రి పొద్దుపోయేదాకా ఫుట్‌బాల్ ఆడారు. విజేతగా గద్వాల టీమ్, రన్నర్‌గా నాగర్‌కర్నూల్ జట్టు నిలిచింది. కార్యక్రమంలో జిల్లా ఫుల్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజారెడ్డి పాల్గొన్నారు.

విన్నర్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు షీల్డును అందజేస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

నేడు డివిజన్‌స్థాయి క్రీడాపోటీలు

కల్వకుర్తి రూరల్, జనవరి 21 : పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ స్థాయి క్రీడలను నిర్వహిస్తునట్లు సీడీపీవో వెంకటమ్మ ఆదివారం తెలిపారు. డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, ఊర్కొండ, చారకొండ, వంగూరు కేజీబీవీ విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్ క్రీడలను నిర్వహిస్తునట్లు ఆమె పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను ఎంఈవో బాసునాయక్ పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యంక లగకుండా చూడాలన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

పెద్దకొత్తపల్లి, జనవరి 21: మండల పరిధిలోని గంత్రావుపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ, తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు గ్రామ నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మణరావు, శ్రీనివాసరావు,అ రవిందాచారి,చిన్నయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ లెనిన్ వర్ధంతి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 21 : జిల్లా కేంద్రంలో ఆదివారం కామ్రేడ్ లెనిన్ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పర్వతాలు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులుశ్రీని వాస్, వెంకటేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జానపద కళాకారులను ఆదరించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 21: జానపద కళాకారులను ఆదరించాలని రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న శివాలయం హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం తరపున గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని, ప్రభుత్వానికి కళాకారులకు వారధిగా పని చేసి కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర జానపద సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి కవిత, కార్యదర్శి స్వామి, జిల్లా నాయకులు రాంచందర్, కృష్ణయ్యగౌడ్, లింగస్వామి, రాములు, మురళీధర్ రావు, పలువురు కళాకారులుపా ల్గొన్నారు.

మైసమ్మ ఆలయచైర్మన్ ఎంపిక

పెద్దకొత్తపల్లి, జనవరి 21: మండల పరిధిలోని నాయినోనిపల్లి మైసమ్మ ఆలయ చైర్మన్‌గా బుడుగు శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, నాయకులు చంద్రయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయనను పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ దండుచ ంద్రయ్య,సర్ప ంచులువెం కటేశ్వర్‌రెడ్డి, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు డివిజన్ స్థాయి కేజీబీవీ క్రీడలు

లింగాల, జనవరి 21: స్థానిక కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నేడు (సోమవారం) డివిజన్ స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి శారద ఆదివారం తెలిపారు. అచ్చంపేట డివిజన్‌లోని 6మండలాల్లో ఉన్న కస్తుర్బాగాంధీ బాలికల విద్యార్థులు పాల్గొంటారనితెలి పారు. కార్యక్రమానికిఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

పాలెం పాఠశాల వజ్రోత్సవాలకు అంతా సిద్ధం

పూర్వ విద్యార్థులకువిరా ళంఅం దజేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, జనవరి 21: ఈనెల 28న మండలంలోని పాలెంలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న వజ్రోత్సవాలకు అంతా సిద్ధం చేసినట్లు సంఘం సభ్యులు మోహన్‌బాబు, బాలకిష్టయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని పాలెంలో టీఎస్ఎం పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లావణ్యానాగరాజు రూ.25 వేలను నిర్వహణ కోసం విరాళంగా సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీశ్రీని వాస్‌గౌడ్, సురేందర్, రామయ్య ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

తాడూరు, జనవరి 21 : మండల పరిధిలోని ఇంద్రకల్‌లో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ప్రమాదవశాత్తు ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బాదేపల్లి ఎల్లగౌడ్‌కు చెందిన బోరు మోటర్, కేబుల్‌వైరు, స్టార్టర్లు ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. బాదేపల్లి శేఖర్‌గౌడ్‌కు చెందిన వ్యవసాయ బోరు మోటార్, స్టార్టర్, కేబుల్ వైర్, కేసింగ్ పైపు ఈ అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. బాషమోని ఆంజనేయులుకు చెందిన 30 పైపులు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. బుద్దారం శ్రీశైలానికి చెందిన రెండు బెండుల పైపుకాలిపోయింది. మల్లేశ్‌కు చెందిన మొక్కజొన్న పంట కూడా దగ్ధమైంది. ఉదయం సమయంలో ఈ అగ్ని ప్రమాదం జరుగడం వల్ల రైతులంతా అప్రమత్తమై ఎక్కడికక్కడ మంటలను ఆర్పారు. లేదంటే భారీ ఎత్తున ప్రమాదం జరిగి పెద్దఎత్తున నష్టపోయే వారని రైతులు అంటున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వైభవంగా బాలరాముని శోభాయాత్ర

అచ్చంపేటలో రాముడి శోభాయాత్రలో పాల్గొన్న గువ్వల బాలరాజు, స్థానిక ప్రముఖులు

అచ్చంపేట, జనవరి 21: అయోధ్యలో సోమవారం బాల రాముని ప్రాణప్రతిష్ఠ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం అచ్చంపేటలో బాల రాముడి ఉత్సవ మూర్తితో శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శోభాయాత్రలో పాల్గొన్నారు. బాల రాముడిని ప్రత్యేక వాహనంలో అలంకరించి భ్రమరాంబ ఆలయం నుంచి ప్రధానవీధుల గుండా ఊరేగించారు. భక్తిశ్రద్ధలతో కోలాటాల బృందం, ఆటాపాటలతో శోభాయాత్ర కొ నసాగింది. మహిళలు మంగళహారతులతో భక్తిపాటలు పాడుకుంటూ పాల్గొన్నారు. శ్రీరాముడి పాటలతో అలరించారు. శోభాయాత్రకు భ క్తులు అడుగడుగునా పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లపు శ్రీనివాసులు, వెంకటేశ్వరశర్మ, ఆకుతోట రామనాథం, ముక్తాల వెంకటేశ్ పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ ..

చారకొండ, జనవరి 21 : అయోధ్య రాముడి అక్షింతలకు ఆదివారం మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకులు లక్ష్మణ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని అగ్రహారంతండా, సూర్యగేట్‌తండాతో పాటు తదితర గ్రామాల్లో అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. నేడు అయోధ్యలో రామ మందిరం ప్రారంభం సందర్భంగా ఆలయం నుంచి అన్ని గ్రామాల్లో బైక్ ర్యాలీ చేపడుతున్నట్లు అర్చకులు చెప్పారు. కార్యక్రమానికి గ్రామాల నుంచి యువత పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంత్‌నాయక్, ఎంపీటీసీ లక్ష్మణ్‌నాయక్, ఉపసర్పంచ్ రూప్‌సింగ్, అర్చకులు మురళీశర్మ పాల్గొన్నారు.

నేడు ఆలయాల్లో పూజలు

కల్వకుర్తి, జనవరి 21 : ఆయోధ్యలో బాల రాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్న నేపథ్యంలో సోమవారం పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటలకు ఆలయంలో మూల విగ్రహాలకు అభిషేకాలు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఉదయం 9 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయోధ్యలో నిర్వహించే బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడీ తెరను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మశ్రీ భార్గవ గురుస్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఆలయాలు శుద్ధి

బల్మూరు, జనవరి 21: నేడు అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ప్రతి దేవాలయాన్ని, వివిధ కులదేవతల ఆలయాలను భక్తులు, నిర్వాహకులు ఆదివారం శుద్ధి చేశారు. గ్రామాల్లో ఇప్పటికే స్వామివారి అక్షింతలు వితరణ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

వెల్దండ, జనవరి 21 : కేస్లీ తండాకు చెందిన డేగావత్ పీర్యానాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఉప్పలట్రస్ట్ సభ్యుడు శంకర్ నాయక్ ద్వారా ట్రస్ట్‌చైర్మన్ వెంకటేశ్ రూ.30 వేలు అందజేశారు. కార్యక్రమంలో భీమ్లా, రమేశ్, శ్రీను, రాజు, రవీందర్, లక్యా, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి...

వెల్దండ, జనవరి 21 : పెండింగ్ పనులను పూర్తి చేయాలని బైరాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఆదివారం ఎమ్మెల్యేను గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. గ్రామస్తులు రాజుయాదవ్, నిరంజన్ ఉన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగొద్దు

పెంట్లవెల్లి, జనవరి 21: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై బండారి సురేశ్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. మద్యం ప్రియులు పా ఠశాలలు, ఆలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయలతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర ప్రదేశాల్లో మద్యం తాగుతున్నారని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ఉపాధ్యాయుడి అంత్యక్రియల్లో పాల్గొన్న నేతలు

తాడూరు, జనవరి 21: మండలంలోని ఐతోల్‌కు చెందిన పీఈటీ కృష్ణప్రసాద్‌గౌడ్ శుక్రవారం ఉదయం హార్ట్ స్ట్రోక్‌తో మృతిచెందారు. ఆయన మృతదేహానికి గ్రామంలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, ఎంపీపీ శ్రీదేవి, వైస్ఎంపీపీ శివలీల, శేఖర్‌గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు.

వివాహిత ఆత్మహత్యా యత్నం

అచ్చంపేటరూరల్. జనవరి 21: మండలంలోని బొమ్మనపల్లికి చెందిన రేణయ్య, అనూష భార్యాభర్తలు. కుటుంబ విషయాల్లో మనస్పర్థాలు వచ్చి ఆదివారం గొడవపడ్డారు. ఈ క్రమంలోనే అనూష పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు అక్కడినుంచి నాగర్‌కర్నూల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ రామనాథం గ్రామస్తులతో కలిసి అనూషను పరామర్శించారు. ఈ ఘటనపై తమ కు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సిద్దాపూర్ పోలీసులు తెలిపారు.

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు 9,002 బస్తాల వేరుశనగ

కల్వకుర్తి, డిసెంబర్ 21 : కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు ఆదివారం 206 మంది రైతులు 9,002 బస్తాల వేరుశనగను తీసుకొచ్చారు. రైతులు తీసుకువచ్చిన వేరుశనగకు వ్యాపారులు టెండర్ నిర్వహించారు. గరిష్ఠంగా క్వింటాకు రూ.7,640 ధర పలుకగా, కనిష్ఠం గా రూ.5,802 ధర పలికింది. సరాసరి గా రూ.7,410 ధరకు వేరుశనగను వ్యాపారులు కొనుగోలు చేశారు. అదే విధంగా 18.50 క్వింటాళ్ల కందులను రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చారు. గరిష్ఠ ధర రూ.9040, కనిష్ఠ ధర రూ.8,890, సరాసరిగా రూ.9,022 ధరకు కందులను వ్యాపారులు కొనుగోలు చేశారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

- నిర్మాణ భవనాన్ని పరిశీలించిన అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యుడు సిస్కోబీ

నాగర్‌కర్నూల్, జనవరి 21: నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యుడు సిస్కోబీ అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి సమీపంలో నిర్మిస్తున్న బ్లడ్‌బ్యాంక్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను తెలుసుకొని కొనియాడారు. జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అందిస్తున్న సేవలు, రక్తదాన శిబిరాలు, చెంచులు, వృద్ధులకు, సంచార వాహన సేవలు, చెంచులకు మగువ లడ్డూల పంపిణీ, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వలంటీర్లకు అందిస్తున్న సీపీఆర్ ట్రైనింగ్ వివరాలను కార్యదర్శి రమేశ్ అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యుడికి తెలిపారు. సేవలపై ఆరా తీసిన ఆయన అభినందిస్తూ మరిన్ని సేవలు అందిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రియలిస్ట్ భాస్కర్‌రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న రెడ్‌క్రాస్‌భ వనాన్నిప రిశీలిస్తున్నఅమె రికన్‌స భ్యుడు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అచ్చంపేట, జనవరి 21: నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుపెంటల్లో ఆదివారం అచ్చంపేట ఆర్డీవో గోపీరాం పర్యటించి, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అటవీ ప్రాంతంలోని అప్పాపూర్‌పెంట, భౌరాపూర్ పెంట, పుల్లాయపల్లి, దోమలపెంట, వటువర్లపల్లి, సార్లపల్లికి వెళ్లి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కొత్త ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండిన వారు తప్పనిసరిగా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట తాసీల్దార్లు రాములు, నాయబ్ సీతారాం, కృష్ణ, ఆర్ఐ పాల్గొన్నారు.

భౌరాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్నిప రిశీలిస్తున్న ఆర్డీవో గోపీరాం

ఉపాధ్యాయ కుటుంబానికి రూ.లక్ష సాయం

చెక్కునుఅం దజేస్తున్నపీ ఆర్‌టీయూ నేతలు

అచ్చంపేట, జనవరి 21: అచ్చంపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పీఆర్‌టీయూ బల్మూర్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయుడు గుర్రం దశరథం కుటుంబాన్ని ఆదివారం పీఆర్‌టీయూ నేతలు పరామర్శించారు. యూనియన్ తరపున రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశామని జిల్లా అధ్యక్షుడు సూర శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బిచ్యానాయక్ తెలిపారు. సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు దశరథం కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంచంద్రరావు, తుమ్మల సురేందర్‌రెడ్డి, మల్లికార్జున్, శివశ్రీనివాస్, నారాయణ, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్, శ్రీనివాస్, పూర్ణస్వామి, నర్సింహారెడ్డి, గోపాల్, నిరంజన్, జహంగీర్, ఉమామహేశ్వర్, అజ్మతుల్లా పాల్గొన్నారు.

ఉమామహేశ్వరం ఉత్సవ శోభితం

అచ్చంపేటరూరల్, జనవరి 21: ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు, రంగాపూర్ నిరంజన్ షావలీ దర్గా ఉర్సు కొనసాగుతున్నాయి. శ్రీ ఉమా మహేశ్వరక్షేత్రం, రంగాపూర్ ఉర్సు ఆదివారం సెలవుకావడంతో భక్తులతో కిటకిలాడుతున్నాయి. పార్వతీపరమేశ్వరుల బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న వేడుకలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రంగాపూర్ ఉర్సు హిందూ, ముస్లిం లు కలిసిమెలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని దర్గాను దర్శించుకోవడంతో మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నది. దర్గా ఉర్సు, బ్రహ్మోత్సవాలు ఒకేసారి ప్రారంభం కావడంతో నల్లమల ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఆదివారం భజన మండలి ఆధ్వర్యంలో భక్తి పాటలతో మహిళలు ,చిన్నారులు కోలాటాలు వేసిన భక్తులను ఉత్సాహపరిచారు. కొండకింద ఉన్న రంగాపూర్, దర్గాతండాలో వెలసిన హజ్రత్ నిరంజన్‌షావలీ దర్గాను దర్శించుకొని భక్తులు ఉమామహేశ్వర క్షేత్రానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకొంటున్నారు.

ఉమామ హేశ్వరంలో భక్తుల సందడి

ఆలిండియా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అచ్చంపేట, జనవరి 21: పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం సీవీకే ఆలిండియా లెవల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. అచ్చంపేట, హైదరాబాద్‌జట్ల మధ్య మ్యాచ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్‌వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. వారంపాటు టోర్నమెంట్ కొనసాగనున్నది. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్నిరకాల వసతులు కల్పించి వచ్చే జనవరి లోపు పనులు పూర్తిచేసి, అన్ని హంగులతో ముందుకు తెస్తామన్నారు. తన పేరుతో టోర్నమెంట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. క్రీడలకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మ్యాచ్‌ను చూసేందుకు క్రీడాభిమానులు, స్థానికులు తరలివచ్చారు. టోర్నమెంట్ ముగింపునకు మాజీ ఇండియా జట్టు కెప్టెన్ అజారుద్దీన్ లేదా ఎవరైనా మంత్రిని తీసుకొస్తానని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కపిలవాయి చంద్రమోహన్, వై.శ్రీనివాసులు, రఘురాం, కౌన్సిలర్ శ్రీనివాసులు, గౌరీ శంకర్, బాబా, వెంకటేశ్, ఎమ్మెల్యే వంశీకృష్ణ కుమారుడు డాక్టర్ యశ్వంత్, రాజేందర్, రామనాథం, కాశన్నయాదవ్, వినోద్, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, నాగ, మల్లికార్జున్, నర్సయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ